ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ : 29.09.2025 సమయం : 1230 గంటలు

ముఖ్యాంశాలు

1. బీహార్లో మూడు అమృత్ భారత్ ఎక్స్ప్రెస్ రైళ్ళను, నాలుగు ప్యాసింజర్ రైళ్ళను రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రారంభించారు.

2. ఈరోజు దేశవ్యాప్తంగా నవరాత్రుల్లో ఏడవ రోజు మహాసప్తమి దుర్గా పూజను జరుపుకుంటున్నారు.
3. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు అమలుకు రాష్ట్ర ప్రభుత్వంతో సహకరించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

4. దుబాయ్ లో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో నిన్న రాత్రి ఏసియా కప్ ఫైనల్ మ్యాచ్ లో భారత్.. పాకిస్తాన్ ను 5 వికెట్ల తేడాతో ఓడించి.. టైటిల్ గెలుచుకుంది.

**VAISHNAW - BIHAR TRAINS**:

బీహార్లో మూడు అమృత్ భారత్ ఎక్స్ప్రెస్ రైళ్ళను, నాలుగు ప్యాసింజర్ రైళ్ళను రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ , బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరితో కలిసి ప్రారంభిం చారు. అశ్విని వైష్ణ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొ న్నారు. కాగా, మూడు అమృత భారత్ ఎక్స్ప్రెస్ రైళ్ళు ముజఫర్ పూర్ నుంచి చర్లపల్లికి, దర్భంగా నుంచి మదర్ జంక్షన్ కు, చాప్రా నుంచి ఆనంద విహార టర్మినల్ కు ప్రయాణిస్తాయని మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. మధ్యతరగతి సామాన్య ప్రజలకు అత్యంత అనువైన అమృత భారత్ ఎక్స్ప్రెస్ రైలు.. దేశంలో ప్రస్తుతం 12 మార్గాల్లో నడుస్తోంది. వాటిల్లో 10 రైళ్ళు బీహార్ నుంచే నడవడం విశేషం. ఈరోజు మూడు కొత్త ఎక్స్ప్రెస్ రైళ్ల ప్రారంభంతో మొత్తం అమృత్ భారత్ ఎక్స్ప్రెస్ రైళ్ళ సంఖ్య 15కి పెరుగుతుంది.

NSD

govt milk

మన దేశంలో పాల ఉత్పత్తి 63 శాతం పెరిగింది. గత పదేళ్లలో పాల ఉత్పత్తి 146 మిలియన్ టన్నుల నుంచి 239 మిలియన్ టన్నులకు పెరిగిందని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రపంచంలో మన దేశం మొదటి స్థానంలో ఉంది. అలాగే ప్రపంచ పాల సరఫరాలో ఒక వంతు భాగస్వామ్యం కలిగి ఉందని వివరించింది. ప్రస్తుతం పాడి పరిశ్రమ జాతీయ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఐదు శాతం తోడ్పడుతోందని, సరాసరి 8 కోట్ల మంది రైతులకు ఉపాధి కల్పిస్తుందని కూడా మంత్రిత్వ శాఖ ఆ ప్రకటనలో పేర్కొంది. దేశం ప్రతి వ్యక్తికి పాలు అందుబాటు మెండుగా పెరిగిందని వివరించింది.

Nsd

Jitendra-aspirational

జమ్ము కాశ్మీర్ లో కిస్తువార్ జిల్లా ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కింద ఆకాంక్షిత వ్యవసాయ జిల్లాగా ఎంపికైందని కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర చెప్పారు. ఇందువల్ల జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో వ్యవసాయం ఊపందుకుంటుందని వ్యవసాయాధారిత వాణిజ్యానికి ప్రోత్సాహం లభిస్తుందని డాక్టర్ సింగ్ సామాజిక మాధ్యమ పోస్టులో తెలిపారు. వచ్చే ఆరేళ్ల కాలం కోసం 2025-26 కేంద్ర బడ్జెట్ లో ప్రభుత్వం వంద ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధిని ప్రకటించిన సంఘటన తెలిసిందే. ఈ సంవత్సరం అక్టోబర్ లో పీఎం ధన్ ధాన్య కృషి యోజనను లాంఛనంగా ప్రారంభించనున్నారు.

Nsd

Maha sapthami

ఈరోజు దేశవ్యాప్తంగా నవరాత్రుల్లో ఏడవ రోజు మహాసప్తమి దుర్గా పూజను జరుపుతున్నారు. దుర్గా పూజ నవరాత్రుల్లో ఈరోజు ప్రత్యేకమైన రోజు కాగా.. ఈ పండుగ అంచంచలమైన భక్తి విశ్వాసాలకు, సానుకూల స్థిర చిత్త సాధనకు ప్రతీక. ఈ సందర్భంగా విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో, గద్వాల జిల్లా జోగులాంబ అమ్మవారి ఆలయంలో, బాసర సరస్వతి అమ్మవారి ఆలయం తదితర ప్రత్యేక ఆలయాలలో విశేష పూజలు జరుగుతున్నాయి. భక్తులు బారులు తీరి అమ్మవారి దర్శనానికి వేచి ఉన్నారు.

Nsd

Telangana – musi rejuvenation

మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు అమలుకు రాష్ట్ర ప్రభుత్వంతో సహకరించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టులో ఇళ్లు కోల్పోయే వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. నది పరివాహక ప్రాంతాల్లో పునరుజ్జీవన పనులకు అడ్డంకిగా ఉండే ఇళ్లు, గుడిసెలను గుర్తించాలని జీహెచ్ఎంసీ పరిధిలోని శాసనసభ్యులకు ముఖ్యమంత్రి సూచించారు. నిన్న సాయంత్రం హైదరాబాద్ లో బతుకమ్మ కుంట ప్రారంభోత్సవం చేసి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గాలను అభివృద్ధి చేయాలని కోరారు. స్థానికంగా ఎన్నికైన ప్రతినిధుల సహకారం లేకపోతే ప్రభుత్వం అభివృద్ధి పనులను చేపట్టలేదని ముఖ్యమంత్రి అన్నారు. అన్ని కార్యాలయాలు ఒక ఛత్రం కింద ఉండేలా అంబర్ పేట నియోజకవర్గంలో మినీ సెక్రటెరియేట్ ప్రాంగణం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

Nsd

Srilanka-hc

శ్రీలంక అధికారిక భాషల్లోకి భారత దిగ్గజ సంగీత కారుడు డాక్టర్ భూపేన్ అజారికా గేయాన్ని కొలంబోలోని స్వామి వివేకానంద సాంస్కృతిక కేంద్రం అనువదించిన విషయాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన మన్ కీ బాత్ ప్రసంగంలో ప్రస్తావించడం ఆ కేంద్రానికి గర్వకారణమని శ్రీలంకలో భారత హైకమిషనర్ సంతోష్ ఝా అన్నారు. మానవత్వానికి గౌరవ సూచిక గేయామైన 'మనూహే మనూహర్ బాటే ' అనే సుప్రసిద్ధ గేయం తమిళ, సింహళ అనువాదాలను శ్లాగిస్తూ ప్రధాన మంత్రి డాక్టర్ భూపేన్ అజారికాకు నివాళులర్పించారు.

Nsd

US SHOOTING

అమెరికాలోని మిచిగాన్ లో మోర్ మాన్ చర్చి లోకి ఒక దుండగుడు తన వాహనంతో దూసుకెళ్లి.. విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో నలుగురు చనిపోయారు. మరో 8 మంది గాయపడ్డారు. పోలీసుల కాల్పుల్లో హతమయ్యే ముందు మాజీ అమెరికా నౌకారవాణ ఉద్యోగి చర్చికి నిప్పు పెట్టాడు. థామస్ జాకబ్ శాన్ ఫోర్డ్ గా గుర్తించిన ఈ దుండగుడు ఇరాక్ యుద్ధంలో పనిచేశాడు. వందలమంది ప్రార్థనల్లో ఉన్న సమయంలో దుండగుడు ఉద్దేశపూర్వకంగా చర్చికి నిప్పు పెట్టి ఈ దారుణానికి పాల్పడ్డాడని పోలీసులు తెలిపారు.

Nsd

AMIT SHAH:

వచ్చే ఏడాది మార్చ్ 31 నాటికి మన దేశం నుంచి వామపక్ష తీవ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెడతామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. న్యూఢిల్లీలో ఈరోజు నక్సలైట్ ముక్తభారత్ సదస్సు ముగింపు సమావేశంలో మాట్లాడుతూ అమిత్ షా .. 2014లో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు భారత్ .. ప్రధానంగా మూడు ప్రదేశాల్లో అంతర్గత భద్రత సమస్యలు ఎదుర్కొందని జమ్మూ కాశ్మీర్ , ఈశాన్య రాష్ట్రాలు వామపక్ష తీవ్రవాదానికి సంబంధించిన కారిడార్లు జాతీయ భద్రతకు హింసాత్మక సంఘటనలు ముప్పుగా పరిణమించాయని అమిత్ షా చెప్పారు. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం దీర్ఘకాలిక వ్యూహాన్ని అనుసరించిందని ఆయన చెప్పారు . ఈశాన్య ప్రాంతాల్లో 2014 - 2024 సంవత్సరాల మధ్య తీవ్రవాద సంఘటనల్లో మరణించిన భద్రత సిబ్బంది సంఖ్య 70 శాతం మేరకు తగ్గిందని ఆయన చెప్పారు. ఈశాన్య రాష్ట్రాల్లో 12 ప్రధాన శాంతి

ఒప్పందాలపై సంతకాలు జరిగాయని 10,500 మంది యువకులు పోలీసులకు లొంగిపోయి ప్రధాన జనజీవన స్రవంతిలో చేరారని అమిత్ షా చెప్పారు. జమ్మూ కాశ్మీర్లో 370 అధికరణం రద్దు పాకిస్తాన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉగ్రవాదంపై చర్య ద్వారా గణనీయమైన ఫలితాలు సాధించామని అప్పటినుంచి భద్రత దళాల మరణాలు 65% పౌర ప్రాణ నష్టం 7 మేరకు తగ్గిందని అమిత్ షా అన్నారు. 2014లో దేశంలో 126 నక్సల్ ప్రభావిత జిల్లాలు ఉండగా ఇది 18 కి తగ్గిందని అత్యంత ప్రభావిత జిల్లాల సంఖ్య కూడా 36 నుంచి 6 కి తగ్గిందని అమిత్ షా చెప్పారు.

NSD

**ASIA CUP**:

ఏషియా కప్ క్రికెట్ ఫైనల్ లో పాకిస్తాన్ ను భారత్ 5 వికెట్ల తేడాతో ఓడించి తన తొమ్మిదవ టైటిల్ ను గెలుచుకుంది. దుబాయ్ లో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో నిన్న రాత్రి ఫైనల్ మ్యాచ్ జరిగింది. 69 పరుగులు చేసి అజేయంగా నిలిచిన తిలక్ వర్మ .. ఈ మ్యాచ్లో భారత్ విజయానికి దోహదం చేశారు . ఈ టోర్నమెంట్లో పాకిస్తాన్ తో జరిగిన మూడు మ్యాచ్ లలో భారత్ విజయం సాధించడం గమనార్హం. ఏషియా కప్ క్రికెట్ టోర్నమెంట్ తదుపరి సంచిక 2027లో జరుగుతుంది.

NSD

**REV. IMD-WEATHER**:

సౌరాష్ట్ర, కచ్, గుజరాత్, కొంకణ్, గోవా, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. అండమాన్ నికోబార్ దీవులు, ఛత్తీస్ ఘడ్ , నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపురలో రానున్న రెండు, మూడు రోజుల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం కురుస్తుంది. ఆంధ్రప్రదేశ్, గుజరాత్,

బీహార్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఒడిశా, అండమాన్ నికోబార్ దీవులు, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, సిక్కింలో ఈరోజు ఉరుములతో కూడిన జల్లులు పడతాయి.

NSD

Isreal-lebanon

ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు నిన్న దక్షిణ లెబనాన్ లో ఉగ్రవాద హెజ్బుల్లా స్థావరాలను లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపాయి. గత సంవత్సరం ఇజ్రాయెల్ – లెబనాన్ మధ్య కుదిరిన సరిహద్దు వివాద పరిష్కార కాల్పుల విరమణకు విరుద్ధంగా నిన్న ఈ సంఘటన జరిగింది. కాగా, ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు కఫర్ రెమెన్- అల్ జర్మాక్ ప్రాంతాల్లో అనేక దాడులకు పాల్పడి ఉపరితలం నుంచి క్షిపణులను ప్రయోగించడంతో భారీ పేలుళ్లు జరిగాయని వార్తను బట్టి తెలుస్తోంది. ఉగ్రవాద హెజ్ బుల్లా సంస్థ ఉపయోగించే సాయుధ డిపోలపై ఈ దాడులు జరిపామని ఇజ్రాయెల్ మిలిటరీ తెలియజేసింది. ఇజ్రాయెల్ లెబనాన్ మధ్య ఘర్షణల నేపథ్యంలో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ గత సంవత్సరం సెప్టెంబర్ నుంచి 4 వేలకు పైగా ప్రజలు చనిపోయారు. 15 వేల మంది గాయపడ్డారు.

Nsd

**GAURAV DP-I**

**29.09.2025**

**JITENDRA - ASPIRATIONAL DISTRICT**

Science and Technology Minister Dr Jitendra Singh has said that Kishtwar district in Jammu and Kashmir has been selected as aspirational agricultural district under PM Dhan Dhaanya Krishi Yojana. In a social media post, Dr Singh said, this will herald agricultural boost and encourage

Agri-Entrepreneurs in this remote far flung area. Government had announced to develop 100 Aspirational Agricultural Districts in the Union Budget 2025-26 for a period of six years. The formal launch of the PM Dhan Dhaanya Krishi Yojana is likely to be held in October this year. The agriculture aspirational districts have been identified based on three key indicators of low crop productivity, low cropping intensity, and less short term credit disbursement.

**<><>DIPENDRA/1118 HRS**

**SHUKLA MP-II**

**29.09.2025**

**US SHOOTING**

At least four people were killed and eight others injured after a former US Marine crashed his vehicle into a Mormon church in Michigan, opened fire with an assault rifle, and set the building on balze before being fatally shot by police. The attacker, identified as Thomas Jacob Sanford of Burton, Michigan, was a veteran of the Iraq War. Police say, he deliberately targeted the church, which was packed with hundreds of worshippers. Two victims were shot dead during the attack, and two more bodies were found later in the burned remains of the church. The shooting ended when two officers confronted Sanford in the parking lot and shot him dead within minutes of the first emergency call. Police are investigating Sanford’s motive and examining his phone and home. Township Police Chief said that there are still people unaccounted for.

**NANDINI/NET/0725 HRs**

**GAURAV DP-I 29.09.2025**

**VAISHNAW - BIHAR TRAINS**

Railways Minister Ashwini Vaishnaw and Bihar Deputy Chief Minister Samrat Choudhary today dedicated seven trains including three Amrit Bharat Express trains to Bihar. Three Amrit Bharat Express trains will connect Muzaffarpur to Charlapalli, Darbhanga to Madar Junction and Chhapra to Anand Vihar Terminal. The Railway Minister joined the event through video conferencing from New Delhi, while Deputy Chief Minister Samrat Choudhary flagged off the trains from Patna Junction.

Also the four new passenger trains connect key towns including Nawada, Islampur, Buxar, and Jhajha. With the launch of three new Amrit Bharat Express trains, the state's connectivity will further improve, which marks an important step towards realizing the vision of Developed India through a Developed Bihar.

**<><><>**

**Bhupendra/Sudha/1157**

**GAURAV DP-I**

**29.09.2025**

**GOVT - MILK PRODUCTION**

The milk production in the country has risen by over 63 per cent from 146 million tonnes to over 239 million tonnes in the last ten years. India

continues to hold 1st position in global milk production and contributes nearly a quarter of the world's supply. The Ministry of Fisheries, Animal Husbandry and Dairying said that currently, dairy is contributing five percent to the national economy and directly employing more than eight crore farmers. The availability of milk for each person in the country has also risen sharply over the past decade. The per capita supply has gone up by 48 per cent, with more than 471 grams per person a day in 2023-24. This is far above the world average of around 322 grams per person a day.

**<><>DIPENDRA/1142 HRS**

**SHUKLA MP-I 29.09.25**

**MAHA SAPTAMI**

Maha Saptami, the seventh day of Navratri, which marks the beginning of Durga Puja, is being celebrated today. One of the most significant rituals on Saptami is the *Kalabau or Naba Patrika Snan* (bathing ceremony), which holds a special place in the Durga Puja celebrations. Maha Saptami reminds us that inner strength and courage can overcome negativity. It is not merely a religious observance but a celebration of resilience, positivity, and unwavering faith in the divine.

**KALYAN LAHA/KOLKATA/MAIL/NANDINI/NET/0754**

**GAURAV** **DP-II**

**29.09.2025**

**ISRAEL-LEBANON**

Israeli warplanes have targeted Hezbollah positions in southern Lebanon yesterday, marking the latest flare-up along the Israel-Lebanon border despite a ceasefire reached last year. As per reports, Israeli aircraft carried out multiple raids on areas around Kfar Remen and Al-Jarmaq, firing air-to-ground missiles that triggered powerful explosions. The Israeli military said its forces struck weapons depots used by Hezbollah. A ceasefire was reached between Hezbollah and Israel in September last year, resulting in more than four thousand deaths and around 17 thousand injuries during the conflict.

**<><><> Sudha/Bhupendra/IANS/0948 HRS**

**GAURAV::JATIN** **DP-II**

**29.09.2025**

**SRI LANKA- HC**

High commissioner of India to Sri Lanka Santosh Jha has said that it is a proud moment for the Swami Vivekananda cultural Centre in Colombo whose efforts to translate Dr. Bhupen Hazarika's song in to Sri Lanka's official languages were appreciated by Prime Minister Narendra Modi during Mann Ki Baat. Prime Minister Modi paid homage to Dr. Bhupen Hazarika and played the Sinhala and Tamil renditions of the famous song Manuhe Manuhar Babe which is often referred to as the Anthem of Humanity. Speaking exclusively to Akashvani, Mr. Jha said the songs were released on the occasion of Birth Centenary celebrations of Dr. Hazarika and were translated and performed by Sri Lankan artists.

**<><><>DR. AHMED MUYEEN FAROOQI/COLOMBO/MAIL/1029 HRS**